# ఇష్టదైవమ్ వెంకన్నకు నేడు సిఎం చంద్రబాబు పట్టువస్త్రాల సమర్పణ


ఫైల్‌ఫోటో

తిరుమల,సెప్టెంబర్23ప్రభాతవార్తప్రతినిధి: ఇష్టవైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు నేటి సాయంత్రం సిఎం చంద్రబాబు దంపతులు తిరుమలకు వస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు రాత్రి గరుడసేవకు అలంకరించే పట్టువస్త్రాలు సమర్పించేందుకు నేటి రాత్రికి ఇక్కడకు చేరుకుంటున్నారు. రాత్రి 7.40 గంటలకు తిరుమలలోని బేడిఆంజనేయస్వామి గుడి వద్దకు చేరుకుని సాంప్రదాయంగా భక్తితో స్వామివారికి పట్టువస్త్రాలు ఊరేగింపుగా తీసుకెళతారు. శ్రీవారి ఆలయంలోపలకు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. అనంతరం ఆయన శ్రీవారిని దర్శించుకుని పెద్దశేషవాహనసేవలో పాల్గొని తిరిగి గాయత్రి అతిధిగృహంలో రాత్రికి బసచేస్తారు. గురువారం ఉదయం 9.10గంటలకు పిఎసిఎ 5 వెంకటాద్రినిలయం ప్రారంభిస్తారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్‌ఓ మురళీకృష్ణ స్వయంగా సిఎం పర్యటన, భద్రత ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త


బ్రహ్మోత్సవాల వేళ విద్యుత్‌కాంతులీనుతున్న శ్రీవారి ఆలయం

బ్రహ్మోత్సవ పర్యవేక్షణకు

# వెడలెను విష్వక్సేనులు




తిరుమల,సెప్టెంబర్23 ప్రభాతవార్తప్రతినిధి: దేవదేవుని సాలకట్ల బ్రహ్మోత్సవాల పర్యవేక్షణకు మంగళవారం సాయంత్రం స్వామివారి సర్వసేనాధిపతి విశ్వక్సేనులు ఊరేగింపుగా వెళ్ళారు. తొలిఘట్టంగా అంకురార్పణ సందర్భంగా మంగళవారం రాత్రి 7గంటల నుంచి 9వరకు వసంతమండపంలో ఈ ఘట్టం జరిగింది. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ అధికారులు పాల్గొన్నారు. నేటి సాయంత్రం 5.143గంటల నుంచి 6.15గంటల మధ్య మీనలగ్నంలో ధ్వజస్తంభంపైకి గరుడపటాన్ని అధిరోహిస్తారు.

# ప్రకృతి వ్యవసాయంపై విస్తృతంగా అవగాహన

## - స్వయం సహాయక సంఘాలు ఉత్తమ ఫలితాలు సాధించేలా అధికారులు కృషి - కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: ప్రకృతి వ్యవసాయంపై విస్తృతంగా గ్రామ స్థాయిల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ప్రత్యేక సమావేభవనంలో మంగళవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ జిల్లా ప్రకృతి వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ అనుబంధ శాఖల సమన్వయంతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాయలసీమ ప్రకృతి వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ రైతులందరు ప్రకృతి వ్యవసాయం ఆచరించేలా విశ్వవ్యాప్తి చేయడం, వ్యవసాయంను లాభదాయకంగా, స్థిరంగా, వాతావరణంను తట్టుకోగలిగేలా చేయడం, ప్రతి ఒక్కరికి సురక్షితమైన ఆహారం అందించడం, నేల ఆరోగ్యంను మెరుగపరచడం, రాబోయే తరాలకు నీటిని సంరక్షించడం ప్రకృతి వ్యవసాయం యొక్క ముఖ్య ఉద్దేశాలన్నారు. గ్రామాల్లో అనుకూలమైన పద్ధతుల ద్వారా రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చునన్నారు. జిల్లాలో పాడి రైతులను అభివృద్ధి చేయడానికి, పశుగ్రాసం పెంచడానికి, సహజ, సేంద్రీయ వ్యవసాయ విధానాల గురించి రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను గ్రామ, మండల స్థాయిల్లో నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయంను పెంపొందించడానికి కృషి చేస్తోందని, వ్యవసాయ అనుబంధ శాఖలైన ఉద్యాన, పశు సంవర్ధకశాఖలు, డిఆర్‌డిఎ, కృషి విజ్ఞాన కేంద్రాలు, గ్రామ పంచాయతీ, ఎంఎంటి(ఫార్మల్ మాస్టర్ ట్రైనర్), సిఆర్‌పిల భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయ లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రకృతి వ్యవసాయంపై 3 రోజుల అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని, మాస్టర్ ట్రైనర్స్ ద్వారా శిక్షణ పొందిన సిబ్బంది గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతుల అవగాహనలో భాగంగా గతంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా లబ్ధిపొందిన కొన్ని విజయగాధలను ఉదహరించాలన్నారు. జిల్లాలో వరి, వేరుసెనగ, కూగగాయలు ప్రధాన పంటలుగా వున్నాయని, ఈ పంటల సాగును ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంభించి సాగు చేయాలన్నారు. వ్యవసాయభూమిలో ఎక్కువ శాతం కృత్రియ ఎరువులు వినియోగించడం ద్వారా భూసారం తగ్గుతుందన్నారు. సీజన్‌ను బట్టి పంటలను మార్చడం, ఒకే పంట పొలంలో వివిధ రకాలైన పంటలను సాగు చేయడం ద్వారా భూసారం తగ్గుతుందన్నారు. సేంద్రీయ వ్యవసాయం ద్వారా పండే పంటలు వర్షాభావ పరిస్థితులను సైతం తట్టుకుని పెరుగుతాయన్నారు. గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ లక్ష్యాలు నిర్ధేశించకుని ముందడుగు వేయాలన్నారు. ఈ ప్రక్రియలో ఆర్‌ఎస్‌కెలను భాగస్వాములను చేయాలన్నారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాసు మాట్లాడుతూ జిల్లాలో 35,211 మంది రైతులు 34,633 ఎకరాల విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని, అలాగే జిల్లాలో 266 క్లస్టర్లలో ఎన్‌ఎంఎంఎఫ్ ద్వారా ప్రకృతి వ్యవసాయం ముందుకు తీసుకువెళ్ళాలని ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ప్రకృతి వ్యవసాయంలో ఉత్తమ ఫలితాలు సాధించిన సోమల వెంకట సుబ్బరాజు, ఎస్.నరేంద్ర, చందుకుమార్, సుజాత, సుమతి, నాగరాజు, చెంగల్‌రెడ్డి, మహేష్, కవితలను కలెక్టర్ సుమిత్‌కుమార్ ప్రసంశాపత్రాలు అందజేసి సన్మానించారు. ఈ సమావేశంలో రాయలసీమ కో-అర్డినేటర్ చంద్రశేఖర్, ఉద్యానశాఖ డిడి మధుసూధన్‌రెడ్డి, డిఆర్‌డిఎ పిడి శ్రీదేవి, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ ఆరీఫ్, సెరికల్చర్ జెడి పద్మావతి, డ్వామా పిడి రవికుమార్, వ్యవసాయశాఖ జెడి మురళీకృష్ణ, ఇతర వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీదేవిగా దర్శనమిచ్చిన

# మరగదాంభిగా అమ్మవారు



కాణిపాకం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంభిగా సమేత మణికంఠేశ్వరాలయంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు మంగళవారం మరగదాంభిగా అమ్మవారు శ్రీలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈమేరకు ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్ ఆధ్వర్యంలో అర్చక స్వాములు స్వామి, అమ్మవార్ల మూలవిరాట్‌లకు ఉదయం ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారిని శ్రీలక్ష్మీదేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈసందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొకు ్కలు తీర్చుకున్నారు. అలాగే సాయంత్రం అమ్మవారికి సామూహిక కుంకుమార్చన నిర్వహించగా రాత్రి అమ్మవారిని ప్రత్యేక పల్లకిపై వుంచి మంగళవాయిద్యాల నడుమ ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ పెంచల కిషోర్, ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్‌లు కోదండపాణి, వాసు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో సేవాభావంతో విధులు

## సమన్వయంతో అంకితభావంతో పనిచేయండి

### -టిటిడి ఉద్యోగుల విధులపై అదనపు ఈఓ వెంకయ్యచౌదరి




తిరుమల,సెప్టెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి: తొమ్మిదిరోజులపాటు జరిగే దేవదేవుని వార్షిక బ్రహ్మోత్సవాల్లో తిరుమలలోని ఉద్యోగులు, అధికారులతోబాటు డిప్యూటేషన్‌పై వచ్చిన ఉద్యోగులు సేవాహావంతో విధులు నిర్వహించాలని టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. ఉద్యోగులందరూ సమన్వయంతో అంకితభావంతో పనిచేయాలని హితవు చేశారు. భక్తి,సేవాభావంతో ఉద్యోగులు వ్యవహరించాలన్నారు బ్రహ్మోత్సవాల్లో మాఢవీదుల్లో, ఆలయంలోపల ఉద్యోగుల సేవలపై మంగళవారం సాయంత్రం టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఈఓ వీరబ్రహ్మం,సివిఎస్‌ఓ కెవి మురళీకృష్ణతో కలసి సమావేశం నిర్వహించారు. ఆలయంలోపల సకాలంలో క్యూలైన్‌క్రమబద్ధీకరణ, క్రమశిక్షణ ,అన్నప్రసాదాలు, తాగునీరు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఉద్యోగులందరూ అంకితభావంతో తమ ఇంట్లో కార్యంగా భావించి సేవలందించాలని నిర్ధేశించారు. వాహనసేవలను వీక్షించేందుకు గ్యాలరీల్లోకి వచ్చే భక్తులకు మరింతగా ఇతోధిక సేవలందించాలన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దామన్నారు.

# చిన్నపిల్లలు, వృద్దులకు జియోట్యాగ్

## -తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు



తిరుమల,సెప్టెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి: నేటి నుండి తిరుమలలో మొదలవుతున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తుల్లో చిన్నపిల్లలు, వృద్ధులు తప్పిపోకుండా పోలీసుశాఖ అన్ని చర్యలు తీసుకుంటోందని, ఇందులో భాగంగా జియోట్యాగ్ వేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లుచేయడం జరిగిందని తిరుపతి జిల్లా ఎస్‌పి లంకెల సుబ్బరాయుడు తెలిపారు. తప్పనిసరిగా పోలీసు సిబ్బంది చిన్నపిల్లలకు జియోట్యాగ్ వేస్తారన్నారు. భక్తుల భద్రతే ధ్యేయంగా సాలకట్ల బ్రహ్మోత్సవాలకు కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నా మన్నారు. నాలుగువేలమంది పోలీసు అధికారులు, సిబ్బందితో బందోబస్తు విధులు నిర్వహించేలా చూస్తున్నామన్నారు. ఆలయ మాఢవీధుల్లో వివిధ గ్యాలరీలలో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద తోపులాట జరగకుండా సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చిన్నారులకు జియోట్యాగింగ్, భక్తుల రద్దీ క్రమబద్ధీకరణ, ట్రాఫిక్ నిర్వహణ, విఐపిలు, భక్తుల భద్రత పోలీసుశాఖ ప్రధాన ధ్యేయమన్నారు. భక్తులతో గౌరవప్రదంగా నడచుకోవాలని పోలీసు సిబ్బందికి సూచించడం జరిగిందన్నారు. నడకమార్గంలో వన్యప్రాణులు సంచారం ఉన్నందున హైఅలెర్ట్ జోన్‌ప్రాంతంలో మరింతమంది సిబ్బంది భద్రత విధుల్లో పాల్గొంటారన్నారు. గరుడసేవ రోజు తిరుమలకు ద్విచక్రవాహనాల అనుమతిని నిలిపివేయడం జరిగిందన్నారు. 24గంటలూ ఘాట్‌రోడ్లపై వాహనాల రాకపోకలు అనుమతి ఉంటుందన్నారు. భక్తులు కూడా ఆర్టీసి బస్సుల్లోనే రాకపోకలు సాగించాలని, పోలీసులుకు సహకరించి తిరుమల యాత్ర విజయవంతం చేసుకోవాలని ఎస్‌పి సుబ్బరాయుడు విజ్ఞప్తి చేశారు.

# నేడు సిఎం చంద్రబాబు పర్యటన

## పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:



ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు బుధ, గురు వారాల్లో రెండు రోజుల పర్యటనలో భాగంగా నేడు బుధవారం సాయంత్రం 5.35 గంటలకు తాజ్ హోటల్ నందు ఏర్పాటు చేసిన హెలి ఫ్యాడ్‌కు చేరుకుని అనంతరం రోడ్డు మార్గాన 6.20 గంటలకు తిరుమల గాయత్రి అతిథి గృహం చేరుకుంటారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన కలెక్టరేట్‌లో జేసీ శుభం బన్సల్‌తో కలిసి జిల్లా అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించి మాట్లాడారు. అనంతరం 7.40 గంటలకు బేడీ ఆంజనేయ స్వామి గుడి వద్దకు సీఎం చేరుకుని ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున సీఎం పట్టు వస్త్రాలు సమర్పించి శ్రీవారిని దర్శించుకుంటారన్నారు. అనంతరం గాయత్రి అతిథి గృహం చేరుకుని రాత్రి బస చేస్తారని, మరుసటి రోజు గురువారం ఉదయం 9.10 నుంచి 9.50 గంటల వరకు వెంకటాద్రి నిలయం టీటీడీ ఏవన్ ట్విన్ కమాండ్ సెంటర్ ఇంటెలిజెంట్ క్రౌడ్ అండ్ సైబర్ కంట్రోల్ శ్రీవారి ప్రసాదాల ఇంగ్రేడియెంట్స్ విజన్ బెస్ట్ సార్టింగ్ మెషిన్ ఫ్లాంట్‌ను ప్రారంభిస్తారు. అనంతరం 10.35 గంటలకు తిరుపతి హోటల్ తాజ్ సమీప హెలిప్యాడ్ చేరుకుని అనంతరం హెలికాప్టర్ ద్వారా అమరావతికి బయలుదేరి వెళతారని కలెక్టర్ తెలియజేశారు.

# గ్రీన్ అంబాసిడర్లకు 6నెలలుగా జీతాల్లేవు

## అసెంబ్లీలో సుధీర్‌రెడ్డి ఆవేదన

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



నిత్యం ప్రజలకు ఆరోగ్యం కల్పించుటకు పగలు రాత్రి తేడా లేకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుటకు సేవలందిస్తున్నారని, పట్టణ పల్లెలో సేవలందిస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు 6నెలలుగా జీతాలివ్వకుంటే వారి కుటుంబాలు ఏం కావవాలని శాసనసభలో శాసనసభ్యుడు బొజ్జల సుధీర్ రెడ్డి మంగళవారం శాసనసభలో తన వాణిని వినిపించారు. ఉదయం సూర్యోదయానికి ముందే ఇళ్ల వద్దకు వచ్చి చెత్తలను సేకరిస్తున్నారని అలాగే నిత్యం పారిశుధ్యం వారి సారధ్యంలోనే నిర్వహిస్తున్నారని అలాంటి పేద కార్మికులకు ఒకటి రెండు కాదు ఆరు నెలలుగా జీతాల్వి కుంటా వారి కుటుంబాలు ఎలా గడవాలని ఎంఎల్‌ఏ ప్రశ్నించారు. వారికి జీతాలు విడుదలకు ఆదేశించాలని స్పీకర్‌ను కోరారు.అలాగే శ్రీకాళహస్తి ప్రభుత్వాసుపత్రిని ముక్కంటీశునికి అనుసంధానం చేయాలని దాంతో అభివృద్ధి ఉంటుందన్నారు. మున్సిపల్ కార్యాలయంలో గతంలో పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించుటకు 154 మంది ఉండేవారని అయితే నేడు కేవలం రెగ్యులర్ ఉద్యోగులు 35 మంది మాత్రమే మిగిలారని ఇలా అయితే పారిశుద్ధ కార్యక్రమాలు ఎలా సాగుతాయని ప్రశ్నించారు. కాగా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంగా విరాలజిల్లుతుంది. ఇక్కడ నిత్యం విఐపిలు వస్తుంటారు. కాబట్టి మున్సిపాలిటికి కనీసం 100 మంది కార్మికులను నియమించుకొనుటకు అనుమతించాలని కోరారు.

## శ్రీ చెంగాళమ్మకు

# గాయత్రిదేవి అలంకారం

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త




శరన్నతరాత్రులలో భాగంగా శ్రీచెంగాళ మాత పరమేశ్వరిదేవికి మంగళవారం గాయత్రి దేవి అలంకారాన్ని చేశారు. నెల్లూరుకు చెందిన గునపాటి మురళీకృష్ణారెడ్డి, ప్రతిమ దంపతులు అలంకారానికి ఉభయకర్తలుగా వ్యవహరించారు. దేవస్థాన యాగమండపంలో నిర్వహించే చండీ యాగానికి అనంతరాజు ఉమామహేశ్వర రావు, లక్ష్మీసుభద్ర దంపతులు ఉభయ కర్తలుగా వ్యవహరించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా రాయుడు బృందంచే సినీ భక్తిగీతాల నృత్య ప్రదర్శన, హరివిల్లు నెల్లూరు వారిచే హాస్యవల్లరి నిర్వహించారు. అలాగే శ్రీనాగేశ్వరస్వామి దేవస్థానంలో పార్వతీదేవికి శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారం చేశారు. ఈ అలంకారానికి చిట్టేటి పెరుమాళ్లు, గోవిందమ్మ దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. శ్రీచెంగాళమ్మ దేవస్థానంలో అసిస్టెంట్ కమిషనర్ బి.ప్రసన్నలక్ష్మి, శ్రీనాగేశ్వరస్వామి దేవస్థానంలో చైర్మన్ తాటిపర్తి ఆదినారాయణరెడ్డిల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

## అన్నపూర్ణ దేవి అలంకారంలో

# ముత్యాలమ్మ తల్లి




చిల్లకూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో అంగరంగ వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. రెండవ రోజు ఉదయం గణపతి పూజ చండీ పారా యణం నవగ్రహ మండపారాధన నిర్వహించారు. సాయంత్రం సహస్రనామార్చన అనం తరం అన్నపూర్ణ దేవి అలంకారంలో ముత్యా లమ్మ గజవాహనంపై కొలువదిరి భక్తులకు దర్శనమిచ్చారు. మాడ వీధుల్లో మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగిం పు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఉభయ ్దాతలుగా ఒరగలి గ్రామానికి చెందిన మాజీ ఏఎంసి చైర్మన్ ఎరట పల్లి జానకిరామ్ రెడ్డి దం పతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించుకుని తీర్థప్రసాద్ స్వీకరించారు. ఈవో నవీన్‌కుమార్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

# కొండంతా వేడుక!

## ఆకట్టుకుంటున్న అద్భుత ప్రదర్శనలు





ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల: కలియుగవైకుంఠం మొత్తం రకరకాల ఫల పుష్ప ప్రదర్శనలతో వేడుక సంతరించుకుంది.అశేషంగా తరలివచ్చే భక్తులకు స్వాగతం పలుకుతూ...వైకుంఠం నుండి భువికి దిగివచ్చే దేవతలకు ఆహ్వానిస్తూ శ్రీవారు కోలువైన ఆలయం మొత్త, పరిసరాలు రకరకాల విద్యుద్దీపకాంతులతో అలరారుతోంది. తిరుమల కొండంతా ఫలపుష్పప్రదర్శనలు, గరుత్మంతుడు ఆనందనిలయాన్ని మోసుకొస్తున్నట్లు సైకతశిల్పం అద్భుతంగా తీర్చిదిద్దారు. కల్యాణవేదిక ఉద్యానవనం ప్రాంతాల్లో పలు రకాల కళాకృతులుఅద్భుతంగా నిలుస్తున్నాయి. దేశంనలుమూలల నుంచి వచ్చిన కళాకారులు తమకు తోచిన విధంగా ఫల,పుష్ప, సైకతంతో కళాకృతులు తీర్చిదిద్దారు. ఒకటేమిటి భక్తులు భక్తిభావంతో తన్మయత్వం చెందేలా కళారూపాలు అద్భుతంగా వున్నాయి.

## డా॥ సుధీర్‌చే ఉదయ్‌కుమార్‌కు ఘనసన్మానం



**శాంతిపురం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** కుప్పం మున్సిపల్ మాజీ ఛైర్మన్ డా॥ సుధీర్ మంగళవారం శాంతిపురం మండల టిడిపి అధ్యక్షుడు ఉదయ్ కుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా శాంతిపురం మండలాన్ని ఆదర్శంగా మలచేలా పని చేయాలని సూచించారు. కుప్పంలో నందిగం కుటుంబానికి ఉన్న ప్రత్యేకతను కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో నేతలు జనార్ధనరెడ్డి,మణి, ఉయ్యాల మునిరెడ్డి, కౌన్సిలర్ గణపతి, డా॥ ప్రశాంత్ గౌడ తదితరులు పాల్గొన్నారు.

## సర్వీస్ రిజిస్టర్ కోసం ప్రతిరోజు ప్రదక్షణలు

**చిత్తూరురూరల్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** చిత్తూరు పట్టణం, తపోవనం ఆశ్రమపాఠశాల యాజమాన్యం ఎన్నో ఏళ్లుగా తిరుగుతున్నా తన సర్వీస్ రిజిస్టర్ ఇవ్వడం లేదని విశ్రాంత ఉపాధ్యాయులు నారాయణరెడ్డి ఆరోపించారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ తాను చిత్తూరులోని తపోవనం ఆశ్రమ పాఠశాలలో 1973 నుంచి 1984వరకు పనిచేసానని, 1984లో డియస్సీలో ఉద్యోగం సాధించి పదవీవిరమణ చెందానని తెలిపారు. తపోవనం పాఠశాల నుంచి జడ్పీసర్వీస్‌కు వచ్చేందుకు సర్వీస్ రిజిస్టర్ లేకపోవడంతో గత సర్వీసు ద్వారా రావాల్సిన లబ్ధిని కోల్పోతున్నాననీ ఆవేదన వ్యక్తం చేసారు. ప్రస్తుతం తనకు తక్కువగా ఫించను వస్తోందని, పూర్వసర్వీసు రిజిస్టర్ అందితే పెన్షన్ పెరుగుదలకు అవకాశం వుంటుందన్నారు. తనకు సర్వీస్ రిజిస్టర్ అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన వేడుకొన్నారు.

## ఇంటిస్థలం ఆక్రమణకు కుట్రలు



**చిత్తూరురూరల్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** భాగపరిష్కారం ద్వారా సంక్రమించిన ఇంటిస్థలాన్ని ఆక్రమించేందుకు జిడినెల్లూరు మండలం పాత వెంకటాపురం పంచాయతీ గెరికలపల్లికి చెందిన ఇద్దరు వ్యక్తులు దౌర్జన్యానికి పాల్పడుతున్నారనీ అదే గ్రామానికి చెందిన మహాలక్ష్మీ ఆరోపించారు. ప్రెస్‌క్లబ్‌లో ఆమె మాట్లాడుతూ తమ గ్రామంలో వున్న ఆస్తిని గతంలో పూర్వీకులు భాగపరిష్కారం చేసి ఇచ్చారనీ, కొందరు తప్పుడు పత్రాలు సృష్టించి వేధిస్తున్నారనీ, వీరిపై పోలీసులకు ఫిర్యాదు చేయగా మాపైనే కేసులు పెడతామని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. మాకు వీరితో పాటు అతని అనుచరుల నుంచి ప్రాణ హాని వుందని, జిల్లా ఎస్పీ స్పందించి చట్టపరంగా తమకు న్యాయం జరిగేలా చూడాలని విన్నవించారు.

**భూమి వేరే వ్యక్తి పేరిట ఆన్‌లైన్‌లో నమోదు:**

తమ భూమి ఆన్‌లైన్‌లో వేరే వ్యక్తి పేరిట నమోదైందని, అధికారులు విచారించి తమ పేరును నమోదు చేయాలని గుడిపాల మండలం రామాపురం గ్రామానికి చెందిన రైతు మురగయ్య కోరారు. ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ కొన్నేళ్ల క్రితం తమ భూమి వివరాలు ఆన్‌లైన్‌లో మరొక వ్యక్తి పేరిట నమోదయిందనీ, దీని కోసం సర్వే చేయాలని ధరఖాస్తు చేసుకోగా అధికారులు విచారించారని, కానీ ఇప్పటి వరకు ఆన్‌లైన్‌లో మాత్రం పేరు మారలేదన్నారు. కలెక్టర్ స్పందించి వెంటనే విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని కోరారు.

## రక్తదానం చేసిన పివికెయన్ కళాశాల విద్యార్థులు



**చిత్తూరురూరల్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** చిత్తూరుపట్టణం, పివికెయన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎన్‌సిసి, వైఆర్‌సి, ఎన్ఎస్ఎస్, ఆర్ఆర్‌సి ఆద్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదానం శిబిరంలో తమ కళాశాల చెందిన 30మంది విద్యార్థులు రక్తదానం చేసినట్లు ప్రిన్సిపాల్ డా. జీవన్‌జ్యోతి తెలిపారు. రక్తదానం చేసి విద్యార్థులకు సర్టిఫికేట్స్, పండ్లు అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సెక్రటరీ ఆర్ సహదేవ నాయుడు, జెసిఐ మెంబరు హరిక్రిష్ణారెడ్డి, కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డా. నాగేంద్రప్రసాద్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ డా.ఎస్, శరవణన్, ఎన్‌సిసి ఆఫీసరు రమేష్, ఆర్ఆర్‌సి, వైఆర్‌సి కోఆర్డినేటర్ గణేష్, రామమూర్తి, చిరంజీవి, గోపి, కళాశాలఅధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన వికలాంగుల సంఘాల ఐక్యకార్యాచరణ సమితి



**చిత్తూరురూరల్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పీ తుషార్ డూడిని మంగళవారం ఏపి వికలాంగుల సంఘాల ఐక్య కార్యాచరణ సమితి (జెఎసి) సభ్యులు మర్యాద పూర్వకంగా కలసి దుశ్శాలువతో సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షులు కొణతం చంద్రశేఖర్, రాష్ట్రఉపాధ్యక్షులు మురళి, జిల్లా మహిళా నేతలు చెంచులక్ష్మీ, కవితలు వికలాంగుల హక్కుల చట్టం 2016 తెలుగు అనువాదం పుస్తకాన్ని ఎస్పీకి అందజేసి వికలాంగుల అట్రాసిటీ చట్టం సెక్షన్ 92 కింద వివిధ పోలీస్‌స్టేషన్లలో సుమారు 96 కేసులు నమోదు చేసారనీ, ఈకేసులనమోదు విషయంలో వివిధ రకాల సమస్యలను ఎదుర్కొంటున్నట్లు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## పీవి ఇంగ్లీషు మీడియం ప్రైమరీ హైస్కూల్ గుర్తింపు రద్దు

**చిత్తూరుహెల్త్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** విజయపురం మండలం పొన్నూరు గ్రామంలోని పివి ఇంగ్లీషు మీడియం ప్రైమరీ హైస్కూల్ గుర్తింపును జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మీ రద్దు చేశారు. ఈ పాఠశాలలో 92 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కావడంతో ఇటీవల 62 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారు. ఈ విషయంపై కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు ఫిర్యాదు రావడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలపై విచారణ నిర్వహించి విద్యాశాఖ అధికారులు పాఠశాల గుర్తింపు రద్దు చేశారు. తల్లిదండ్రులు గుర్తింపులేని పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించరాదని డిఇఓ వరలక్ష్మీ తెలిపారు.

## స్మశాన వాటికకు స్థలం మంజూరుకు చర్యలు

**గుడిపాల, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** మండల పరధిలోని 189 కొత్తపల్లి గ్రామానికి స్మశాన స్థలం మంజూరు చేయాలని సర్పంచ్ పెరిలా, గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఇది వరకు తమ గ్రామానికి స్మశానం వుండేదని అయితే ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంలో భాగంగా స్మశానం పూర్తిగా రోడ్డు విస్తరణలో పోయిందన్నారు. తమ గ్రామస్తులు ప్రస్తుతం తాత్కాలికంగా పాత చెరువుకు సమీపంలో స్మశానంను ఏర్పాటు చేసుకున్నామని, వర్షాలు కురవడంతో చెరువులో నీరు చేరడంతో మృతి చెందిన వారిని పూడ్చడానికి సైతం స్మశానంలో స్థలం లేదన్నారు. చెరువు సమీపంలో మృతదేహాలను పూడ్చితే చెరువు నీరు కలుషితం అవుతుందని, అధికారులు స్పందించి తమ గ్రామానికి ప్రత్యామ్నాయంగా స్మశాన స్థలం మంజూరు చేయాలని వారు కోరారుస్మశాన స్థలం ఏర్పాటు చేయాలని తాము ఇది వరకే తహసిల్దారును కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## హంద్రీ-నీవా నీటికై ప్రత్యేక కాలువ ఏర్పాటు



**శాంతిపురం, సెప్టెంబర్ 23ప్రభాతవార్త** మండలంలోని తుమ్మిశి పెద్ద చెరువుకు హంద్రీ-నీవా కాలువల ద్వారా నీళ్ల వచ్చేలా గు ంజార్లపల్లి సర్పంచ్ జనార్ధనరెడ్డి ప్రత్యేక కాలువ ఏర్పాటు పనులు చేయిస్తున్నారు. తుమ్మిశి పెద్ద చెరువుకు నీరు చేరితే యాభైశాతం బోర్లు, బావుల్లో నీటిమట్టం పెరుగుతుంది. ఇటీవల హెచ్ఎన్ఎస్ఎస్ కాలువలో అధికారులు గేటును సుమారు రెండువందలమీటర్ల ముందుకు ఏర్పాటుచేశారు. దీంతో నీరు రావడం లేదు. దీంతో సర్పంచ్ రైతులతో మాట్లాడి వారి పొలాల్లో కాలువ ఏర్పాటుపనులు చేపట్టారు. చిన్నారిదొడ్డి నుంచి కాలువ తవ్వేలా చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఎల్.జయరాంరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణంకు స్థల పరిశీలన



**శాంతిపురం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** మండలంలోని ఒడ్డువంక ఎస్టీ కాలనీకి ఆరు లక్షలతో మంజూరైన సిమెంట్ రోడ్డు నిర్మాణంకు ఎంపిడిఓ పిఆర్ కుమార్ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం కుట్టుశిక్షణ కేం ద్రాన్ని తనిఖీ చేసి సంబంధిత అధికారులతో మాట్లాడి మార్కెటింగ్‌కు చర్యలు తీసుకుంటా మన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాస్కర్ పాల్గొన్నారు.

## కామాక్షిదేవి అవతారంలో దుర్గామాత



**వి.కోట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** స్థానిక దుర్గా నగర్‌లోని శ్రీ దుర్గామాత ఆలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా మొదలయ్యాయి.అమ్మవారు మంగళవారం కామాక్షి దేవి రూపంలో దర్శనమిచ్చారు. అమ్మవారికి తహశీల్దార్ ఉదయ్ సంతోష్, రెవెన్యూ సిబ్బంది పూజలు జరిపారు. సాయంత్రం అమ్మవారికి ఊంజల్ సేవ నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దామోదర్‌రెడ్డి, కార్యదర్శి జగన్మోహన్‌రెడ్డి, కోశాధికారి తుకారా ం, కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు భాస్కర శర్మ, మహిళలు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**రామకుప్పం, సెప్టె ంబర్ 23 ప్రభాతవార్త** మండలంలోని ముద్దనపల్లికి చెందిన నవీన్‌కుమార్‌కు సిఎంఆర్ఎఫ్ కింద మంజూరైన 3.6లక్షల చెక్కును మంగళ వారం కూటమి నేతలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు కుప్పం ప్రజల ఆరోగ్యంపైప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. కార్యక్రమంలో నేతలు మునస్వామి, పత్ర నారాయణ, వెంకటరమణ, ఆనందరెడ్డి, సీతాపతి, గుర్రప్ప, వెంకటరామగౌడు, కృష్ణానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం



**కాణిపాకం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి సోమవారం రాత్రి ఓ భక్తుడు లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు బెంగుళూరుకు చెందిన అనిల్‌రెడ్డి అనే భక్తుడునిత్యాన్నదానంకు 1,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని దాత టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడుకు చెక్‌రూపంలో అందజేశారు. దాతకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## వరసిద్దుని దర్శించుకున్న విజయనగరం ఎంపీ



**కాణిపాకం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** విజయనగరం పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు మంగళవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ రాజగోపుం వద్ద ఈఓ కె.పెంచల కిషోర్,అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొ న్నారు. వారికి వేదమండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు.అలాగే దేవస్థానం అన్నదాన భవన్‌లో అన్నప్రసాదం స్వీకరించారు. వారి వెంట ఆలయ ఏఈఓరవీంద్రబాబు,సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని సేవలో సినీ నటుడు ఉదయ్ శంకర్



**కాణిపాకం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** ప్రముఖ సినీ నటుడు ఉదయ్ శంకర్ మంగళవారం కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆయనకు వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు.

## బాలయ్యను కలసిన కంచర్ల

**- కుప్పంలో కేన్సర్ శిబిరాల ఏర్పాటుపై కృతజ్ఞతలు !!**



**కుప్పం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** హిందూపురం ఎమ్మెల్యే, బసవతారకం అమెరికన్ -ఇండో కేన్సర్ ఆస్పత్రిఛైర్మన్ నందమూరి బాలకృష్ణను ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ కలిశారు. మంగళవారం అమరావతిలో అసెంబ్లీ ప్రాంగణంలో బాలయ్యను కలసిన కంచర్ల కుప్పంలో ప్రజల సౌకర్యార్థం కేన్సర్ స్క్రీనింగ్ శిబిరాలు, టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుచేయడం పట్ల ఆయనకు కుప్పం ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కుప్పం నియోజ కవర్గ ప్రజల కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని ఈసందర్భంగా బాలకృష్ణ పేర్కొన్నట్లు డా॥ కంచర్ల తెలిపారు.

## మహిళల ఆరోగ్యం కోసమే స్వస్త్ నారీ కార్యక్రమం

**- పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు**



**కుప్పం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** మహిళల ఆరోగ్యం కోసమే కూటమి ప్రభుత్వం స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఏరియా ఆస్పత్రి వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్వస్త్ నారీ కార్యక్రమంలో ఉచితంగా బిపి, చక్కెర వ్యాధి, థైరాయిడ్ ఇతర పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిఎం చంద్రబాబునాయుడు కుప్పం నియోజకవర్గంలో ప్రారంభించిన టాటా డిటిజిల్ నెర్వ్ సెంటర్ (డిఐఎన్‌సి) సేవలు మరింత విస్తృతమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పలువురికి పౌష్టికాహారం అందించారు.మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, రెస్కో ఛైర్మన్ ప్రతాప్‌కుమార్, కడ సభ్యుడు రాజ్‌కుమార్, జనసేన కోఆర్డినేటర్ నరేష్, ఎంఎస్ విజయకుమారి, వైద్యబృందం పాల్గొన్నారు.

## నారుమానుకొటాలు ఎస్సీ కాలనీకి నూతన సిసి రోడ్డు



**కుప్పం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో మండలంలోని మోట్లచేను పంచాయతీ నారుమానుకొటాలు ఎస్సీ కాలనీలో నూతనంగా సిమెంట్ రోడ్డు నిర్మాణానికి టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో కాలనీలో రోడ్డు వేస్తున్నట్లు తెలిపారు. అవసరం ఉన్న అన్ని గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కార్యక్రమంలో కడ సభ్యుడు రామచంద్ర, తెలుగుయువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చెక్కునత్తం మణి, నేతలు సికె విజయ్,బాబు, రాజారాం, కనకరాజ్, విభూషణ్, తిరుపతి, సుబ్రమణి, హైదర్ వలీ, ఎతిరాజులు, ప్రకాష్, సంతానం పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన మురళి కుటుంబీకులు తెదేపాలో చేరారు.

## వేపూరు కాలనీలో మంచినీటి సమస్య పరిష్కారం



**కుప్పం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** మండలంలోని మిట్టపల్లి పంచాయతీ వేపూరు కాలనీలో మంచినీటి సమస్య పరిషా ్కరమైంది. సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కాలనీలో నూతనంగా బోరు వేసి మోటారు, పైప్‌లైన్ ఏర్పాటుచేసి నీటి పంపిణీ చేపట్టారు.కాలనీ వాసులు సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు.టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, కడ సభ్యుడు రామచంద్ర, క్లస్టర్ ఇన్‌చార్జ్ హైదర్ వలీ, యూనిట్ ఇన్‌చార్జ్ లీలా వెంకటేష్, సీనియర్ నేత చలపతి, మంజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవారి కళ్యాణోత్సవం జయప్రదం చేయాలి



**కుప్పం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో అక్టోబర్ 4న మండలంలోని శ్రీ బేటరాయస్వామి కొండ ఆలయం వద్ద టిటిడిచే శ్రీవారి కళ్యాణోత్సవాన్ని నిర్వహించ నున్నట్లు టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం తెలిపారు. మంగళవారం స్థానిక మండల కార్యాల యంలో శ్రీవారి కళ్యాణోత్సవం పోస్టర్లను కడ పిడి వికాస్ మర్మత్,పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, ఆర్టీఓ శ్రీనివాసులు రాజు, డిఎస్పీ పార్థసారథి,కడ సభ్యుడు రాజ్‌కుమార్, రెస్కో ఛైర్మన్ ప్రతాప్ తదితరులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా శాంతారాం మాట్లాడుతూ కళ్యాణోత్సవ ంకు సుమారు యాభైవేలమంది దాకా భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇందుకు ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో తగు చర్యలు చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.అనంతరం కళ్యాణోత్సవం ఏర్పాట్లపై చర్చించారు.తహశీల్దార్ చిట్టిబాబు, ఎఫ్ఆరో వ్ జయశంకర్, డిడిఎంహెచ్ఓ గంగాదేవి, అర్చకులు ప్రతాప్‌సింహ, వల్లెప్ప,సంతోష్ పాల్గొన్నారు.

## కోడికూయకముందే రైతులతో సాధక బాధలు

**- కుప్పం ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు ప్రత్యేక చొరవ !!**



**కుప్పం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** కోడి కూయక ముందే వేకువ జామున నాలుగు గంటలకు మార్కెట్ యార్డ్‌కు చేరుకుని కుప్పం ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు పంటలు మార్కెట్‌కు తీసుకొచ్చిన రైతుల సాధక బాధలు అడిగి తెలుసుకుని రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుకున్నారు. మంగళవారం వేకువజామున నాలుగు గంటలకు కుప్పం మార్కెట్ యార్డుకు వివిధ రకాల పంటలను తీసుకు వచ్చిన రైతులతో ఆయన మాట్లాడారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మార్కెట్లో దళారీలు లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు రైతుల పంటలకు మంచి ధరలు అందేలా చర్యలు చేపడ్తామన్నారు.మండీ యజమానులు సిండికేట్ కాకుండా చూస్తామన్నారు.ఎఎంసి డైరెక్టర్ ఇర్ఫాన్ పాల్గొన్నారు

## అన్ని చెరువులకు కృష్ణాజలాలు వచ్చేలా చర్యలు



**శాంతిపురం, సెప్టె ంబర్ 23 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు సూచనలతో శాంతిపురం మండలంలో అన్ని చెరువులకు కృష్ణాజలాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ నాయుడు పేర్కొన్నారు. మంగళవారం సైతం తెదేపా నేతలు మండలంలో హెచ్ఎన్ఎస్ఎస్ కాలువలు, చెరువులు పరిశీలన చేశారు. ప్రస్తుతానికి మండలంలోని ఏడు చెరువులకు నీళ్ల చేరి నిండాయన్నారు. నిమ్మనపల్లి, సంతూరు, దండికుప్పం, జేడు, గంగోజమ్మ, బాపనచెరువు, పెద్దన్న చెరువులని ండాయన్నారు. కార్యక్రమంలో నేతలు జనార్ధనరెడ్డి, చంద్ర, ఎల్.జయరాంరెడ్డి, మణి, రాజే ంద్రప్రసాద్, నాగరాజు, గోపాల్, లోకేష్, హరినాథ్‌రెడ్డి, అనసూయ, సుగుణమ్మ, చంద్రకళ, శ్యామల, మునిరెడ్డి, గోవిందరాజులు, మురళి పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## గంగమ్మకు చల్లా బాబు దంపతులచే పట్టు వస్త్రసాలు సమర్పణ



**బోయకొండ(చౌడేపల్లి), సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మకు దసరా మహోత్సవాల సందర్భంగా పుంగనూరు తేదేపా ఇన్‌ఛార్జీ చల్లా రామచంద్రారెడ్డి(బాబు) దంపతులచే ఎమ్మెల్యే, పట్టు వస్త్రాలు సమర్పించారు. ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం వారిని ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. పట్టు వస్త్రాల సమర్పణానంతరం బాలత్రిపురసుందరీదేవిగా కొలువుతీరిన గంగమ్మ దర్శనభాగ్యం కల్పించారు. యాగశాలలో చల్లా బాబు దంపతులకు వేదాశీర్వాదం పవిత్ర తీర్థ ప్రసాదాలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు.

**లోకం సుభిక్షింగా వుండాలి : చల్లాబాబు**

శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మ దయతో లోకం సుభిక్షింగా వుండాలని చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన తర్వాత ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ రథసారధి నారా చంద్రబాబు నాయుడు మరో పదేళ్ళు ముఖ్యమంత్రిగా కొనసాగి మరింత అభివృద్ధి పనులకు నాంది పలకాలన్నారు. శక్తిక్షేత్రం బోయకొండలో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వివరించారు. తేదేపా మండలాధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి), మాదిరాజు లక్ష్మీపతిరాజు, మాధవరెడ్డి, వెంకటముని, సుబ్రమణ్యం, పూల చంద్రమౌళి, బోయకొండ సుబ్బు, పాళెంరెడ్డి, సోమశేఖర్, పవన్, అనూష్‌రాయల్, అర్జున్‌రాయల్, మణి, గోపి, ఆలయ అధికార, సిబ్బంది పాల్గొన్నారు.

## పురుషులకూ అవగాహన అవసరం



**చౌడేపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** పౌష్టికాహారంపై పురుషులకు అవగాహన అవసరమని ఐసిడిఎస్ ఎసిడిపిఓ సుజాత అన్నారు. పౌష్టికాహార మసోత్సవం సందర్భంగా పుదిపట్ల, లద్దిగం అంగన్‌వాడీల పరిధిలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. తల్లులు, చిన్నపిల్లలకు ఎలాంటి అహారమందించాలి, ఏఏ ఆహార పదార్థాల్లో ఏ విధమైన పోషక విలువలుంటాయన్న అంశాలపై తల్లులు, వారి భర్తలకు అవగాహన కల్పించారు. సూపర్ వైజర్ సులోచనా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మురళీమోహన్ పనితీరు అద్భుతం



**పూతలపట్టు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త** పూతలపట్టు నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేసి మునునెన్నడు లేని రీతిలో అధిక మెజార్టీ ఘన విజయం సాధించి, అనతి కాలంలోనే పూతలపట్టు నియోజవర్గం కీర్తిని అసెంబ్లీలో ప్రస్తావించడమే కాకుండా నియోజవర్గంకు క్రమశిక్షణగా హాజరు కావడం నిరంతరం తన ప్రశ్నలతో తన ప్రాంతా అభివృద్ధి కొరకు కావలసిన ఆకాంక్షలపై అభివృద్ధి కార్యక్రమాలపై వివిధ శాఖలతో సమన్వయం చేసుకోని ఎప్పటి కప్పుడు అభివృద్ధి కార్యక్రమాలకు పర్యవేక్షిస్తూ నిరంతరం పూతలపట్టు నియోజవర్గం అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న శాసనసభ్యులు మురళీమోహన్ పనితీరు అద్భుతం అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుంటూరు మురళి కొనియాడారు.

## శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా శ్రీ చౌడేశ్వరి దేవి



**పుంగనూరు సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** మండలంలోని చదళ్ల గ్రామంలో వెలసిన శ్రీ సప్త మాతృక సమేత శ్రీ చౌడేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాలలో శ్రీ బాలా త్రిపుర సుందరిగా దర్శనమిచ్చారు. మంగళవారం ఉదయం మంచి ఆలయంలో గురు ప్రార్ధన గణపతి పూజ,పుణ్యాహవచనం, సోమ కుంభ ఆరాధన, వేదిక అర్చన, అగ్ని ప్రతిష్ట నిర్వహించారు. అగ్ని ప్రతిష్ట అనంతరము, మహాగణపతి హోమ ము, సుబ్రహ్మణ్యస్వామి హోమము, శ్రీచౌడేశ్వరి దేవి మూల మంత్ర హోమము, నవగ్రహ హోమము, శ్రీ లక్ష్మీదేవి హోమము, శ్రీ దేవి సూక్త హోమము, ప్రాయశ్చిత్తం, ద్రవ్య ఆహుతి, పూర్ణాహుతి, మహాదీపారాధన, మంత్రపుష్పారాధన, అర్చన దీపారాధనలు నిర్వహించారు అనంతరం అమ్మవారి మూలవిరాట్ ను శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణతో వైభవంగాతీర్చిదిద్దారు.ఆలయ వ్యవస్థాపకులు ఎం వేణుగోపాల్ రెడ్డి కుటుంబ సమేతంగాలో పాల్గొన్నారు.

## బీసీవై రామచంద్ర యాదవ్ ఇంటికి వెల్లువెత్తుతున్న జనం



**పుంగనూరు సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** విజయదశమి సందర్భంగా బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ 11 రోజులపాటు నిత్య అహోరాత్ర చండీయాగం ప్రారంభించారు. తన ఇంటి ఆవరణలో ఏర్పాటుచేసిన పర్ణశాలలో దంపతీ సమేతంగా ఆయన నిత్య అహోరాత్ర చండీ హోమానికి సిద్ధమయ్యారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రుత్వికులు అమ్మవారికి హోమాది క్రతువు లను నిర్వహించారు. 11 రోజులపాటు నిరంతరా యంగా వైభవంగా నిర్వహించే యాగాలకు ప్రజలకు ఆయన ఆహ్వానం పలకడంతో నియోజకవర్గం అనుమల నుంచి ప్రజలు విలువలా తరలివస్తున్నారు. నిత్య హోమాల కారణంగా తను 11 రోజులు అందుబాటులో ఉండాలని, అత్యవసరవిషయాలకోసం కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కార్యకర్తలకు, ప్రజలకు సూచించారు.

## అవసరమైన సౌకర్యాలు కల్పించడంపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ



**సోమల,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** సోమల మండలంలోని చెన్నపట్నం చెరువు, గువ్వలగుట్ట, వీర్లపల్లి ఎస్టి కాలనీలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశీలించారు. కాలనీల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించడంపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పూర్తిగా శిథిలావస్థలో ఉన్న ఇళ్లను తిరిగి నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఆధార్ కార్డు లేని వారికి తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవారు

**సదుం సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం జాంద్రపేటలోని శ్రీశ్రీశ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో అమ్మవారిని, వారణాసి వీధిలోని శ్రీ కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారిని, బురగమంద పంచాయతీ పచార్మాకులపల్లిలోని శ్రీ శ్రీ గంగాపురంఅమ్మ వారి ఆలయంలో అమ్మవారిని గాయత్రీ దేవి అలంకరణలో పూజలు నిర్వహిం చారు. ఇందులో భాగంగా సదుం గ్రామదేవత సదుమమ్మకు ఎల్లమ్మ రజక సంఘం ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు పూజ సామాగ్రి అందజేశారు. అదేవిధంగా ఆలయాల్లో ఉదయం హోమం జరిపించారు. అమ్మవారికి ఉదయం ప్రత్యేక సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం విశేషంగా అలంకరించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు వినియోగించారు. కార్యక్రమంలో అర్చకులు రఘునాధరావు, హరినాథ్,ఆలయ నిర్వాహకులు జక్కల రవి సుబ్రహ్మణ్యం , అప్ప రెడ్డి రెడ్డప్ప రెడ్డి , కోదండ , సహదేవ, సుబ్రహ్మణ్యం, నాగరాజా పాల్గొన్నారు .

## ప్రకృతి సాగు రైతు నాగరాజును ఆదర్శంగా తీసుకోవాలి



**కల్లూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త** ప్రకృతి వ్యవసాయ సాగు రైతు నాగరాజును పంటలు సాగు చేసే రైతులందరూ ఆదర్శంగా తీసుకొని సేంద్రియ వ్యవసాయ పంటల సాగుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. సదుం మండలం బూరుగుమంద పంచాయతీ దేవదార మాకులపల్లి కు చెందిన విశ్రాంత ఆర్టిసి ఉన్నతాధికారి నాగరాజు తనకున్న ఏడు ఎకరాల మామిడి తోటను సేంద్రియ పద్ధతిలో సాగు చేసి మంచి ధరతో అమ్మినారు. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లా కలెక్టరేట్లో మంగళవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ రైతు నాగరాజును ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాసు, మార్కెటింగ్ అధికారి పైజునిషా, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ రమేష్ పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి

**కల్లూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**



పులిచెర్ల మం డలం రేణుమాకులపల్లి వడ్డీపల్లెలో నూతనంగా నిర్మిం చిన శ్రీ సీతారామ లక్ష్మణ హనుమంత ఆలయంలో మంగళవారం జరిగిన మూల విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఆలయ ధర్మకర్త సుబ్బరత్నం గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందని గ్రామస్తులు ఐకమత్యంతో. ఆలయాన్ని నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సురేందర్ నాథ్ రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షుడు నాద మునిరెడ్డి, వ్యాపారవేత్త రాయల్ మోహన్, సర్పంచ్ గిరిధర్ రెడ్డి. వైసీపీ నాయకులు రెడ్డి ఈశ్వర రెడ్డి, మురవత్ భాష, హేమ, లోకనాథరెడ్డి, సుబ్బరాజు, రాజేష్, లక్ష్మీపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సౌకర్యాలు కల్పించకపోయినా... పన్నులు కట్టాలా ?



సూళ్లూరుపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు సౌకర్యాలు కల్పించకపోయినా పన్నులు కట్టాల్సిన దుస్థితి ఏర్పడిందని సూళ్లూరు వార్డు కౌన్సిలర్ కదూరు లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నిర్వహించిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ఆమె ప్రసంగించారు. సూళ్లూరు ప్రాంతంలో రోడ్డు, డ్రైనేజి సక్రమంగా లేవని, తాగేందుకు మంచినీళ్లు కూడా సక్రమంగా సరఫరా చేయలేకపోతున్నామని అన్నారు. అలాగే డంపింగ్ యార్డు సమస్యను ఆమె కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. సూళ్లూరుకు దగ్గరగా ఉన్న వాటంబేడు రోడ్డు పక్కనే మున్సిపాలిటీలోని చెత్తను తీసుకొచ్చి వేయడం సమంజసం కాదన్నారు. గతంలో ఇదే పరిస్థితి ఉంటే దాన్ని సరిదిద్ది ఆ ప్రాంతాన్ని వినియోగంలోకి తీసుకొచ్చారని చెప్పారు. తిరిగి అదే ప్రాంతంలో చెత్త వేయడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఈ ప్రక్రియను నిలిపివేయాలని కోరారు. కౌన్సిలర్ చిన్ని సత్యం మాట్లాడుతూ టిపిబిఓ ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని, ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నప్పటికీ వాటిని కూడా చూసే తీరిక ఆయనకు లేదని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం భవనాలు కట్టాలంటూ వచ్చిన ప్రతి దానికి అభ్యంతరాలు పెడుతూ ప్రజలను అవస్థలకు గురిచేస్తున్నాడని తెలిపారు. కౌన్సిలర్ కొండూరు జనార్ధన్ మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యం అంతంతమాత్రంగానే ఉందని, గమండ్లవీధిలో తాను కౌన్సిలర్‌గా ఎన్నికైనప్పటి నుంచి వర్షపు నీరు పోయే మార్గాన్ని చూపించాలని కోరినా ఇంతవరకు అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని తెలిపారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కమిషనర్ కె.చిన్నయ్య, మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్ మీజూరు రామకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

## పండక్కి ఊరెళుతున్నారా... ఇళ్లు జాగ్రత్త : సిఐ



కోట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : దసరా సందర్భంగా విద్యాసంస్థలకు సెలవులు వచ్చాయి. దీంతో చాలామంది విహార యాత్రలకు, స్వగ్రామాలకు, శుభకార్యక్రమాలకు, అమ్మమ్మ నానమ్మ ఇళ్లకు వెళుతుంటారు. అదే అదునుగా భావించి దొంగలు తమ చేతి వాటం ప్రదర్శించే అవకాశం ఉంది. తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు జరుగుతాయి. ఈ క్రమంలో మంగళవారం వాకాడు సిఐ హుస్సేన్‌బాషా 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ దసరా సెలవుల్లో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇంటికి తాళం వేసి వెళ్లే వారు విలువైన వస్తువులు, బంగారు ఆభరణాలు, పెద్దమొత్తంలో నగదు ఇంట్లో ఉంచి వెళ్లవద్దని తెలిపారు. బ్యాంకు లాకర్‌లో భద్రపరచుకోవడం లేదా వెంట తీసుకెళ్లడం మంచిదన్నారు. ఇళ్ల వద్ద సిసి కెమెరాలు అత్యాధునిక అలారం సిస్టం ఏర్పాటు చేసుకుంటే మంచిదన్నారు. బీరువా తాళం ఇంట్లోనే ఏదో ఒకచోట భద్రపరచి వెళ్లవద్దన్నారు. వాహనాలు తాళాలు కనిపించకుండా భద్రపరచు కోవాలన్నారు. ప్రధానగేటుకు తాళం వేసిన ఇళ్లను దొంగలు సులభంగా పసిగట్టే అవకాశం ఉందని, రోడ్డు వైపు కాకుండా పక్క వైపున తలుపునకు తాళం వేయాలని సూచించారు. లోపల గదిలో లైటు వేయాలన్నారు. బంగారు ఆభర ణాలతో వెళుతున్నప్పుడు రైళ్లు, బస్సులు ఎక్కేసమయంలోను అప్రమత్తంగా ఉండాలన్నారు. రద్దీ వేళ దృష్టి మరల్చి చోరీలకు పాల్పడుతుంటారని తెలిపారు. ప్రయాణాల్లో అపరిచితులు ఇచ్చే ఆహార పదార్థాలు తీసుకోవద్దని సూచించారు. అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు.

## గాయత్రిదేవి అలంకారంలో కోటమ్మ



కోట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: దసరా ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం కోటమ్మ గ్రామదేవత గాయత్రిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. అధిష్టాన దేవతగా అమ్మవారిని పూజించారు. సకలమంత్రాలకు, వేదాలకు మూలమైన దేవతగా గాయత్రిదేవి ప్రసిద్ధి. మహత్తర శక్తిగత దేవతగా భక్తులకు దర్శనమిచ్చారు. విద్యానగర్‌లో కూడా గణేశ్ ఆలయంలో శరన్నవ రాత్రుల ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.

## బ్రహ్మోత్సవాలకు పోలీసు బందోబస్తు

కోట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: తిరుమలలో జరిగే శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు వాకాడు సర్కిల్ పరిధిలోని కోట, చిట్టమూరు, వాకాడు పోలీసులు, సిఐలు, ఎస్ఐలతో పాటు పోలీసు సిబ్బంది బందోబస్తుకు తరలి వెళ్లారు. మరోపక్క నూతన ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ పర్యటనతో పాటు ఇటు సీఎం చంద్రబాబునాయుడు పర్యటన కూడా తిరుమలలో ఉండటంతో ఈ ప్రాంత పోలీసులందరూ బందోబస్తుకు తరలి వెళ్లారు. పోలీసు స్టేషన్‌లో ఒకరిద్దరు కానిస్టేబుళ్లు మాత్రమే కనిపిస్తున్నాయి.

## అంగరంగ వైభవంగా అమ్మణ్ణికి సారె



సూళ్లూరుపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : శరన్నవ రాత్రులలో భాగంగా శ్రీచెంగాళమాత పరమేశ్వరి దేవికి పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి సమర్పిస్తున్న సారెలో భాగంగా మంగళవారం రాత్రి శ్రీనగర్ కాలనీ వాసులు సారెను సమర్పించారు. మేళతాళాలు, బాణాసంచా వేడుకలతో అంగరంగ వైభవంగా అమ్మణ్ణికి సారె సమర్పించారు. సూళ్లూరు, గంగమిట్ట, కాపువీధి, కావలివీధి, శ్రీపొట్టి శ్రీరాములు వీధి, రైల్వేకాలనీల నుంచి అమ్మణ్ణికి భక్తిపూర్వకంగా సాంప్రదాయబద్ధంగా సారెను సమర్పించారు. దేవస్థాన సహాయక కమిషనర్ బి.ప్రసన్నలక్ష్మి సారె సమర్పించే ప్రాంతాలకు వెళ్లి పూజలు చేసి సారెను తీసుకొచ్చే వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

## దేశాలకే ఆదర్శంగా ఉన్న ప్రధానమంత్రి మోడీ



వెంకటగిరి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన ప్రపంచ దేశాలకే ఆదర్శంగా ఉందని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్ఎస్ఆర్ నాయుడు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పక్షోత్సవాల సందర్భంగా వెంకటగిరి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ తనుజ రెడ్డితో కలిసి ఆయన మొక్కలు నాటారు. ముందుగా బిజెపి కార్యాలయంలో పలువురు బిజెపిలో ఎస్ఎస్ఆర్ నాయుడు ఆధ్వర్యంలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా లేసి ఆహ్వానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు ఇచ్చినట్లు తెలిపారు. ఎంపీపీ తనుజరెడ్డి మాట్లాడుతూ మహిళల సంక్షేమ కోసం ప్రధానమంత్రి మోడీ అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కృష్ణమూర్తి, తిరుపాలు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటుపరం చేయరాదని ధర్నా




వెంకటగిరి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: మెడికల్ కళాశాల ప్రైవేటుపరం చేయాలన్న ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించుకోవాలని పిడిఎస్ఓ ఆధ్వర్యంలో విద్యార్థులు పట్టణ పురవీధులు ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేయాలన్న ఆలోచన మంచిది ప్రభుత్వ మెడికల్ కాదని పిడిఎస్‌లో పట్టణ నాయకులు సిహెచ్ పవన్ తెలిపారు. అనంతరం తహశీల్దార్ వినతి పత్రం అందజేశారు.

## స్థానికంగా నివాసం లేని ఓటర్లను తొలగించాలి



బాలాయపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: స్థానికంగా నివాసం లేని ఓటర్లను తొలగించాలని డిప్యూటీ తహశీల్దార్ సందీప్ కుమార్ తెలిపారు. స్త్రీ శక్తీ కార్యాలయంలో ఓటర్ల జాబితాపై బిఎల్వోలతో డిప్యూటీ తహశీల్దార్ సమావేశం నిర్వహించారు. మండలంలో 38 పోలింగ్ బూతులు ఉన్నాయని తెలిపారు. 2002 ఓటర్ల జాబితాలో 24266 ఓటర్లు ఉన్నారని, ఆ జాబితా ప్రకారం 35 సంవత్సరాలు వయస్సు ఉన్నవారిని గుర్తించి, జాబితాలో లేనివారి ఎపిక్ నెం. నమోదు చేయాలని బిఎల్వోలకు సూచించారు. మరణించినవారు, గ్రామంలో నివాసం లేనివారు, అనర్హులు ఉంటే తొలగించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిజిటల్ అసిస్టెంట్ పెంచలయ్య, బిఎల్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కలివేలమ్మ తిరునాళ్ల ప్రారంభం



వెంకటగిరి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: గ్రామ శక్తి స్వరూపిణి కల్వేలమ్మ తిరునాళ్ల రెండో రోజు అమ్మవారిని పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. అమ్మ వారికి హారతులు ఇచ్చే కొబ్బరికాయ కొట్టి పట్టణవాసులు పూజలు నిర్వహి ంచారు. అమ్మవారి రథాన్ని మహిళలు చిన్నారులు భక్తి ప్రజలతో పురవీధుల్లో లాగారు. ఘనంగా కలివేలమ్మ తిరుణాల రెండో రోజు జరిగింది.

## కబ్జాకు గురవుతున్న చెరువు పట్టించుకోండి



వెంకటగిరి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: పట్టణంలోని అమ్మవారిపేట చెరువును కొందరు కబ్జా చేస్తున్న పట్టించుకోవడం లేదని కౌన్సిలర్, నియోజకవర్గ వై.యస్.ఆర్.సి.పి పార్టీ ఆర్.టి.ఐ. విభాగపు అధ్యక్షుడు ఆరి శంకరయ్య తెలిపారు. ధర్మపురం మడుగు స్వామి ఇంటి పక్కన గల గుంత ఏర్పడి నీటితో నిండి ఉండడం వలన, ప్రజలు ప్రమాదాలకు గురి అవుతున్నారు. అమ్మవారిపేట చెరువు సర్వే నెం. 215లో 36 ఎకరాల 10 సెంట్లు. ఈ ప్రాంతంలో 1 ఎకరా 5 కోట్ల రూపాయిల వరకు ధర ఉంది. అయితే ఈ స్థలం ఆక్రమణలకు గురిఅవుతుంది.

## ఓటర్ లిస్టు పరిశీలనపై అవగాహన



వాకాడు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు తిరుపతి కలెక్టర్ సూచన మేరకు 2002 ఓటర్ లిస్టు ఈ 2025 ఓటర్ లిస్టును వెరిఫై చేయవల్సిందిగా సూచించారని తహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్ తెలిపారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్ఓలు, వీఆర్ఏలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఏ విధంగా వెరిఫై చేయాలని సూచనలు, ఆదేశాలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్, వీఆర్ఓలు, వీఆర్ఏలు, మండలంలోని బూతు స్థాయి అధికారులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## పాడి రైతుల శిక్షణా కార్యక్రమం



గూడూరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: నెల్లూరు జిల్లా ఆత్మ వారి సౌజన్యంతో మంగళవారం ప్రాంతీయ పశువైద్యశాల చెన్నూరు వైద్యశాల వారిచే గూడూరు మండలం పాడి రైతుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రైతులకు పాడిపశువుల పెంపకం ఆవశ్యకత, కాలంలో పశువులలో వచ్చే వ్యాధుల గురించి లేగదూడల పెంపకం గురించి సహాయ సంచాలకులు ప్రాంతీయ పశు వైద్యశాల డాక్టర్ బి సురేష్ అవగాహన కల్పించారు. సహాయ సంచాలకులు డా. బి.వి. సుబ్రహ్మణ్యం, పశు వైద్య అధికారి డా. రాజేష్ వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గోపి నాయక్ వ్యవసాయ శాఖకు సంబంధించిన సూచనలను సలహాలను ఇచ్చారు.

## వాడ వాడల్లో శక్తి ఆలయాల్లో దసరా సంబరాలు



శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పట్టణంలో మంగళవారం శక్తి ఆలయాలు భవాని మాలలు ధరించిన మహిళలో కిట కిట లాడింది. పట్టణంలోని ఏడుగంగమ్మల ఆలయంలో అమ్మవారిని బ్రహ్మాచారిణి దేవిదా తీర్చి దిద్దారు.భాస్కర్‌పేట చాముండేశ్వరిదేవిని భవాని అలంకారంతో ముస్తాబు చేసారు. బజారువీధిలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో గర్భారక్తాంభికదేవి ఆలంకారం నిర్వహించారు. కాగా పానగల్‌లోని పొన్నాలమ్మ ఆలయంలో వెలసిన అమ్మవారికి ప్రత్యేక అలంకారాన్ని నిర్వహించారు. గంగమ్మ ఆలయంలో గాయత్రీదేవి అలంకారం దర్శనమించారు. బిపి అగ్రహారంలోని గంగమ్మ ఆలయంలో వెలసిన అమ్మవారిని వెండి కవచ దేవి అలంకారాన్ని నిర్వహించారు. బహదూరు పేటలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో వెలసిన అమ్మవారిని నాగపూసుని దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఆశేష సంఖ్యలో భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు.

## శ్రీచక్రధారిణీ...బాల త్రిపుర సుందరీదేవీ పాహిమాం



బోయకొండ(చౌడేపల్లి), సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: బోయకొండ గంగమ్మ ఆదివారం బాలత్రిపుర సుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. శక్తిక్షేత్రం బోయకొండలో దసరా మహోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఉదయాన్నే వేదపండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషాభిషేకం, బాలత్రిపుర సుందరీదేవీ అలంకరణగావించారు. చౌడేపల్లి పిల్లారి ఏజెన్సీస్ అధినేత పిల్లారి జీవన్ ప్రకాస్ కుటుంబ సభ్యులు, తిరుపతి వేణుగోపాల్ రెడ్డి, సుగుణ, బెంగ ళూరు శివకుమార్, దుర్గ, ఒంటిమిట్ట నాయునివారు, మదనపల్లి మణికంత, సుమలత, మురళి, కన్యాకుమారి, ముళబాగల్ హనుమప్ప, విద్యావతిలు అలంకరణకు ఉభయదారులుగా వ్యవహించారు. ఆలయ ఆవరణంలో నిర్వహించిన పలు హోమాలు భక్తులను అలరించాయి. ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం, ఆలయ అర్చక, అధికార, సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య!

చిత్తూరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: చిత్తూరు టుటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గిరింపేట దుర్గానగర్ కాలనీలో వివాహిత తసీమ్(22) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తసీమ్ భర్త డి.సుల్తాన్ భాషా సౌదీ ఆరేబియాలోని ఒక కాఫీ షాప్‌లో పని చేస్తున్నాడు. దుర్గానగర్ కాలనీలోని ఇంట్లో సుల్తాన్ భాషా భార్య తసీమ్‌తో పాటు అత్తమామలు వుండేవారు. ఈ క్రమంలో తసీమ్‌కు సోమవారం భర్త డి.సుల్తాన్ భాషా ఫోన్ చేసి ఇంట్లో అనారోగ్యంతో వున్న తన తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని, ఎక్కువ సార్లు తనకు ఫోన్ చేయవద్దని సూచించాడు. దీంతో మనోవేదనకు గురైన తసీమ్ తన ఇంట్లోనే బెడ్‌రూమ్‌లోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ మేరకు టుటౌన్ ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇళ్ళ నిర్మాణాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్ల పాత్ర కీలకం:కలెక్టర్



చిత్తూరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయడం లో హౌసింగ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ గృహ నిర్మాణశాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో మంగళవారం కలెక్టర్ పూతలపట్టు, జిడినెల్లూరు నియోజకవర్గాల్లో ఇళ్ళ నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ డిఇలు, ఎఇలు, ఇజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ దశల్లో వున్న ఇళ్ళ నిర్మాణాలు, లేఅవుట్లను ప్రతిరోజు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు క్షేత్ర స్థాయిలో పనులు జరుగుతున్న తీరును పక్కాగా పరిశీలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి సుబ్రమణ్యం, ఇఇ శంకరప్ప, హౌసింగ్ ఎఇలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## రేకులు షెడ్ తొలగించారని ఆత్మహత్యాయత్నం




గంగవరం,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :అధికారులు ఆకస్మికంగా తాను నిర్మించుకున్న రేకుల షెడ్డును కూల్చివేయడంతో దళిత మహిళ తీవ్ర ఆందోళనకు గురై అధికారుల సమక్షంలోనే యాసిడ్ సేవించి ఆత్మ హత్యకు పాల్పడ్డ సంఘటన సోమవారం మండలంలోని కల్లుపల్లె పంచాయతీ బూడిదపల్లెలో చోటు చేసుకుంది. ఈ సంఘటనపై స్పందించిన ప్రజా సంఘాలు మంగళవారం స్థానిక తాహశీల్దారు కార్యాలయం వద్ద బాధితురాలి కుటుంబ సభ్యులతో కలిసి న్యాయం కోసం ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఓబులరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్,జాతీయ మానవ హక్కుల మరియు అవినీతి నిర్మూలన సంస్థ ప్రతినిధి డివి మునిరత్నం మాట్లాడుతూ..బూడిదపల్లె గ్రామంలో అగ్రకులాల ఇళ్ళకు సమీపంలోనే అదే గ్రామానికి చెందిన నరశింహులు,మణెమ్మ అనే నిరుపేద దళిత కుటుంబం వారి పూర్వీకుల నుండి ఒక సెంటు ప్రభుత్వ స్థలంలో ఓ పూరిగెడిసెలో నివాసం ఉంటూ జీవనపం సాగించేవారు. పూరిగుడిసె కూలిపోగా రేకుల షెడ్డును ఏర్పాటు చేసుకోవడానికి పనులు మొదలు పెట్టినారు. ఈ నేపథ్యంలో కొందరు అగ్రవర్ణాల వారు అధికార పార్టీ నాయకుల ప్రోద్బలంలో రెవెన్యూ,పోలీసులు అధికారులు సోమవారం దళితులు నిర్మించుకున్న రేకుల షెడ్డును జేసీబీలతో ధ్వంసం చేశారు. దీంతో ఆవేదన చెందిన దళిత మహిళ యాసిడ్ సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.

## పక్కాగా ఇంటింటి చెత్త సేకరణ : జడ్పీ సిఇఓ



యాదమరి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమంను పక్కాగా నిర్వహించి గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జడ్పీ సిఇఓ రవికుమార్ నాయుడు ఆదేశించారు. జడ్పీ సిఇఓ రవికుమార్‌నాయుడు మంగళవారం కాశిరాళ్ళ గ్రామ పంచాయతీ పెరుమాళ్ళపెంట గ్రామంలో మురికినీటి కాలువ సమస్య పరిష్కారం కోసం విచ్చేశారు. ఈ సందర్భంగా జడ్పీ సిఇఓ గ్రామంలో జరుగుతున్న ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వీరేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ బాలత్రిపుర సుందరీ దేవిగా...తాతయ్య గుంట గంగమ్మ

తిరుపతి రవాణా, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ దేవస్థానంలో శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో మంగళవారము ఉదయము అభిషేకము, హోమము మరియు కుంకుమార్చన నిర్వహించారు. రాత్రి ఊంజలిసేవలో అమ్మవారు శ్రీ బాలత్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమములో ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, పాలక మండలి సభ్యులు యం.గుణ, జి.భాగ్యవల్లి, బి.సుబ్రహ్మ ణ్యం, రాజా రుద్ర కిషోర్, ఎ.వరలక్ష్మిమి, పి.విమల, టి చంద్రశేఖర్, యన్ శ్యామల, యు.మధులత, ఇ.లక్ష్మణరావు పాల్గొన్నారని ఆలయ చైర్మన్ వి. మహేష్ యాదవ్, కార్యనిర్వహణాధికారి ఎ. జయకుమార్ పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## ట్రై సైకిల్ అందజేత



గూడూరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: కూలి పని నిమ్మిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు తన రెండు కాళ్ళను కోల్పోయిన, అశోక్ నగర్ ప్రాంతానికి చెందిన జగన్నాటి మణికంతకు శాసన సభ్యులు సునీల్ కుమార్‌ని కలిసి తనకు ట్రై సైకిల్ అందించాలని కోరగా వెంటనే స్పందించిన శాసన సభ్యులు వారు ట్రై సైకిల్‌ను తెప్పించి శాసన సభ్యులు తమ్ముడు పాశం సురేష్, స్థానిక నాయకుల ద్వారా వారికి ట్రై సైకిల్ అందించారు.

## నారాయణలో స్మార్ట్ ఇండియా హాకథాన్ 2025



గూడూరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: పట్టణంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి (ఇంటర్నల్) స్మార్ట్ ఇండియా హాకథాన్ 2025 ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలశాల ప్రిన్సిపాల్ రవి ప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రోగ్రామ్ విద్యార్థులలో సృజనాత్మకతను, ఆవిష్కరణాత్మక ఆలోచనను ప్రోత్సహించేందుకు జాతీయ స్థాయిలో నిర్వహించబడుతున్న ఒక ప్రతిష్టాత్మక పోటీ. స్మార్ట్ ఇండియా హాకథాన్ విద్యార్థులకు వారి ఆలోచనలను రూపకం చేసుకునే అవకాశం ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ ఇంజనీరింగ్ కళాశాల గూడూరు విద్యార్థులు అన్ని డిపార్మెంట్ నుంచి 121 టీమ్స్, ఒక్కో టీంకి ఆరు మంది విద్యార్థులు చొప్పున మొత్తం 726 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ దత్తాత్రేయ శర్మ, కళాశాల డీన్ విశ్వక్సేనరెడ్డి, ఏవో కొండారెడ్డి, వివిధ విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## 26న జిల్లా సదస్సును జయప్రదం చేయండి

గూడూరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: ఈ నెల 26వ తేదీన గూడూరు పట్టణంలోని రిటైర్డ్ ఎంప్లాయీస్ భవనంలో బిసిడబ్ల్యాయు జిల్లా సదస్సును జయప్రదం చేయాలని బి.సి. డబ్ల్యాయు జిల్లా గౌరవ అధ్యక్షులు డి.పిపోలయ్య పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంఘం, భారత కార్మిక సమైఖ్య సంఘాల జిల్లా కార్యవర్గం అధ్వర్యంలో గూడూరు పట్టణంలోని స్థానిక రిటైర్డ్స్ ఎంప్లాయిస్ భవనంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీడబ్ల్యాయు జిల్లా గౌరవ అధ్యక్షులు డి.పి పోలయ్య మాట్లాడుతూ సర్కిలర్ 1214ను రద్దు చేసి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రామకృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు జి హరికృష్ణ రెడ్డి, సిపిఐ( ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డి.పి పోల య్య, ఐఎఫ్టియు ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు, కే రమేష్, కె చంగల్‌రావు, పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా గౌరవ అధ్యక్షులు డిపి పోలయ్య, ఐఎఫ్టియు ఐఎఫ్‌టి యు నాయకులు కె చంగల్ రావు, బీసీడబ్ల్యాయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శు లు డి. నవకోటి, ఎం అనీల్, నాయకులు రత్నం, ఐ ఎఫ్‌టియు మండల నాయకులు పంతగిరి రత్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గళాన్ని అసెంబ్లీలో వినిపించిన పాశం



గూడూరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: గత వైసిపి ప్రభుత్వం చేపట్టిన జిల్లాల విభజనలో భాగంగా నెల్లూరు జిల్లాలో ఉన్నటువంటి గూడూరును తిరుపతి జిల్లాలో కలిపారు. దీని వలన గూడూరు ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నియోజకవర్గం పరిధిలోని వాకాడు, చిట్టమూరు, కోట, చిల్లకూరు, గూడూరు మండలాలు, గూడూరు పట్టణం లోని ప్రజలు ఏదైనా పని నిమిత్తం, అధికారులను కలవాలని తిరుపతి వెళ్లాలంటే దాదాపుగా 150 కి.మీ ప్రయాణించాలన్నారు. గతంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో మహిళలతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో కూడా గూడూరును నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చున్నారు. జిల్లా కానీ పక్షంలో మా గూడూరును నెల్లూరు జిల్లాలో కలిపితే నియోజకవర్గం ప్రజలందరు ప్రభుత్వానికి ఋణపడి ఉంటామని తెలిపారు.

## చిరుధాన్యాలతో గర్భిణిలకు పౌష్టికాహారం

కోట,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : తల్లి,బిడ్డల సంక్షేమ కోసం గర్భవతులు బాలింతలు తప్పని సరిగా చిరుధాన్యాలతో కూడిన పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ ఫైపర్ వైజర్ కవిత కోరారు. మంగళవారం మండల పరిధిలోని గూడలి పంచాయతీలోని ఎన్టీఆర్ కాలనీలో పోషణ మాసం భాగంగా జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీచిటర్లు, తదతరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో సిబ్బంది కొరతను భర్తీ చేయండి : ఎమ్మెల్యే

గూడూరు మునిసిపాలిటీ నందు సిబ్బంది లేక చాలా పనులు పెండింగ్‌లో ఉన్నాయని, డిఈని కేటాయించాలని విజయవాడలో సిఈని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కలసి వినతి పత్రం అందజేసారు. అనంతరం బిసి సెక్రటరీ మాధవి లతని కలసి నియోజకవర్గంలోని బిసి రెసిడెన్షియల్ స్కూల్స్ నందు ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయాలనీ, మౌళిక వసతులు ఏర్పాటు చేయాలనీ, అలాగే రోజు వారి వేతనంతో పనిచేస్తున్న వారిని అవుట్ సోర్సింగ్ పద్ధతిన చేర్పించేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించినట్లు శాసన సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బిల్లు చెంచురామయ్య, తాతపూడి ఇశ్రాయల్ కుమార్, పార్లమెంట్ సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి ఈశం శెట్టి నటశేఖర్, నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షులు ఎండి అబ్దుల్ రహీమ్, పట్టణం ఉపాధ్యక్షులు ఆరికట్ల మస్తాన్ నాయుడు, తక్కెళ్ల పాటి చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయించండి: ఎమ్మెల్యే



వెంకటగిరి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: నిరుద్యోగ సమస్య లేకుండా చేసేందుకు వెంకటగిరి ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయించాలని సీఎం చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే రామకృష్ణ వినతి పత్రం అందజేశారు. అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడుని ఎమ్మెల్యే కలిసి నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక నివేదిక నివేదిక చేశారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడానికి వెంకటగిరి ప్రాంతంలో ప్రభుత్వ భూములు ఉన్నాయని తెలిపారు. సోమశిల సల్లముఖి లింక్ కెనాల్‌కి ఆల్తూరుపాడు వద్ద రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు ఇవ్వాలని కోరారు.

## టీటీడీలో ఎలాంటి దొంగతనం జరగలేదు : నేదురుమల్లి



వెంకటగిరి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో దొంగతనం జరిగిందని బిజెపి వారు చేసిన ఆరోపణలు అవాస్తవాన్ని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తెలిపారు. బిజెపి వారు చేసిన ఆరోపణలను ఖండించారు. అది జనసేన అయినా, బిజెపి అయినా, మిస్టర్ చంద్రబాబు నాయుడు స్క్రిప్ట్ రాసి వారికి అందజేస్తాడు. మిస్టర్ నాయుడు ఏ స్క్రిప్ట్ ఇచ్చినా అందరూ చదువుతారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై చల్లే పనిలో కూటమి వాడున్నట్లు తెలిపారు. ప్రజలకు అన్నీ తెలుసని తెలిపారు.

## మోదీ చిత్రపటానికి పాలాభిషేకాలు



శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : భారత ప్రధాని నరేంద్రమోదీ సూచనలతో ఆయన 75వ జన్మదినం సందర్భంగా పేద బడుగు, బలహీన, మధ్య తరగతి ప్రజలకు ఉపయోగకరంగా జిఎస్‌టి మినహాయింపును మంత్రి నిర్మలాసీతారామన్ రూపకల్పన చేసి ఆదుకున్నారని రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్ అన్నారు. మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని బేరి వారి మండపం వద్ద ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి కార్యకర్తలు పాలాభిషేకం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన జిఎస్‌టి సంస్కరణలు పేద మధ్య ప్రజల జీవనసరళిని దృష్టిలో పెట్టుకొని సరళీకృతం చేయటం పేదల పట్ల నిత్యావసర సరకుల అందుబాటులో ఉండటానికి తీసుకున్న నిర్ణయం మహోన్నత మైదన్నారు. అనంతరం నాలుగు మాడావీధుల్లో భారీ ర్యాలి నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో బిడి బాలిజి,రాష్ట్ర సభ్యులు కండ్రిగ ఉమ, సుబ్రమణ్యంరెడ్డి, కొండేటి గోపాల్,హరీష్‌రెడ్డి,వేడాం కృష్ణయ్య, బాగిర్తి వవెంకటేశ్,తిరుమల శెట్టి నరేష్, ప్రేమ్‌కుమార్ గరికపాటి రమేష్, చాగణం శైలజ, అమర్‌నాధ్, రమణారెడ్డి, వాసు యాదవ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుచ్చిపై విహరించిన ఆదిత్యాయుడు

తిరుచానూరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త : తిరుచానూరులోని తిరుమాడ వీధులలో సూర్య భగవానుడు తిరుచ్చిపై ఊరేగితో భక్తులను అనుగ్రహించారు. ఆదిత్యాయుని హస్తనక్షత్రం సందర్భంగా సుప్రభాతంతో స్వామివారిని మేలుకొలుపు ఏకాంత అభిషేకం నిర్వహించారు. సాయంత్రం స్వామివారి సుందరంగా అలంకరించి తిరుచ్చిపై కొలువు తీర్చారు. అనంతరం స్వామివారిని తిరమాడ వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ భాస్కర్, రాధాకృష్ణమూర్తి ఇతర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

**సూళ్ళూరుపేట పురపాలక సంఘము**
8-2-1 పార్కువీధి, సూళ్ళూరుపేట -524 121, ఫోన్ : 7093900652
mail:sullurpet.mplty@gmail.com
ఆర్ఓసి నెం.398/2024/ఇ1 తేది : 23.09.2025
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు**
సూళ్ళూరుపేట పురపాలక సంఘము నందు NHM and APHSS Funds నిధులతో 1 పనికి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ఫ్లాట్ ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. టెండరుదారులు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.apeprocument.gov.in నుండి టెండరు షెడ్యూల్‌ను డౌన్‌లోడ్ చేసుకొనవచ్చు మరియు తదుపరి వివరాలు పొందవచ్చును. టెండర్ల స్వీకరణకు మొదలు తేది : 24.09.2025, టెండర్లు వేయుటకు చివరి తేది 09.10.2025.
మునిసిపల్ కమీషనరు
సూళ్ళూరుపేట పురపాలక సంఘం